


# ఇబ్రహీంపట్నం లీమ్స్ ఆసుపత్రిపై కేసు

**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 29, ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని లీమ్స్ ఆసుపత్రిపై ఒక గ్రూపు రక్తం బదులుగా మరో గ్రూపు రక్తం ఎక్కించారంటూ బాధితుడు పోలీసులకు ఫిర్యాదు. ఆసుపత్రిపై కేసునమోదు చేసిన పోలీసులు. బాధితుని బందువులు తెలిపిన వివరాల మేరకు... గత నెల 16న నోముల గామానికి చెందిన శోభ అనారోగ్యంతో ఆసుపత్రిలో అడ్మిట్ కాగా ఎబి+ రక్తం ఎక్కించి మందులు ఇచ్చి ఇంటికి పంపినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. కాగా అప్పటి నుంచి ఆరోగ్యం మెరుగుపడక తరచూ చికిత్స కోసం ఆసుపత్రిలో వైద్యం చేయించుకుంటుంది. ఆగస్టు 23న ఆరోగ్యం మరింత క్షినించడంతో నగరంలోని ఉస్మానియా ఆస్పత్రికి తీసుకుళ్ళగా ఐసియూలో పెట్టి అన్ని పరిక్షలు చేయగా ఆగస్టు 17న ఓ+ రక్తం బదులుగా ఎబి+ రక్తం ఎక్కించినట్లు ఉస్మానియా ఆసుపత్రి వైద్యులు నిర్ధారించినట్లు ఫిర్యాదులో తెలిపారు. శోభ భర్త శ్రీకాంత్ ఫిర్యాదు మేరకు ఇబ్రహీంపట్నం పోలీసులు కేసునమోదు చేశారు. కేసు దర్యాప్తులో ఉంది.

# ప్రతి పౌరుడు యూనిఫాం లేని పోలీస్

**మేడ్చల్, ఆగస్టు 29. ప్రభాతవార్త :** సమాజంలోని ప్రతి పౌరుడు యూనిఫాం లేని పోలీస్ అని మేడ్చల్ డిసిపి కోటిరెడ్డి అన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ కార్యక్రమంలో భాగంగా గురువారం మేడ్చల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్‌ను డిసిపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ సమాజంలో జరిగే అసాంఘిక కార్యకలాపాల సమాచారాన్ని పోలీసులకు అందించే బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని తెలిపారు. ప్రతి గ్రామంలో, కాలనీలల్లో సీసీ కెమరాలను ఏర్పాటు చేయాలని కోరారు. మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని, ట్రాఫిక్ నిబందనలను పాటించి వాహనాలను నడిపించాలని సూచించారు. క్రీడలతో స్నేహభావాన్ని పెంపొందించుకుని, ఒకరికొకరు సహకారం అందించే విదంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఏసిపి శ్రీనివాస్‌రెడ్డి, మేడ్చల్ సీఐ సత్యనారాయణ, పోలీస్ సిబ్బంది, క్రీడాకారులు పాల్గొన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

## ఇద్దరు దొంగలు అరెస్టు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (ఆగస్టు 29) :** అర్థరాత్రి వేళ మూసి ఉన్న వ్యాపార సముదాయాలను టార్గెట్‌గా చేసుకొని దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాను షాద్‌నగర్ పోలీసులు గుర్తించారు. గురువారం పట్టణ సీఐ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలు వెల్లడించారు. ఈనెల 19న షాద్‌నగర్ పట్టణంలోని జీఆర్ ఎలక్ట్రానిక్స్ మొబైల్ షాప్‌లో రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు షట్టర్‌ను పైకిలేపి లోపలికి ప్రవేశించి దొంగతనానికి పాల్పడినట్లు షాపు యజమాని బూరుగు సతీష్ ఫిర్యాదు చేశారు. బాధితుడి ఫిర్యాదు ఆధారంగా విచారణ చేపట్టిన పోలీసులు సీసీ ఫుటేజీ, టెక్నికల్ ఆధారాలతో గంగాధర్, అనిల్, హన్మంతరాజ్, పృద్వీరాజ్, శశి అనే ఆరుగురు వ్యక్తులు కలిసి దొంగతనాలకు పాల్పడుతున్నట్లు గుర్తించారు. అయితే దొంగతనాల్లో ప్రధాన సూత్రధారులుగా ఉన్న గంగాధర్, అనిల్‌ను బెంగళూరు పోలీసులు అరెస్టు చేశారు. మిగతా నలుగురు నిందితుల్లో హన్మంత్‌రాజ్, పృధ్వీరాజ్‌లను షాద్‌నగర్ పోలీసులు అరెస్టు చేశారు. షాద్‌నగర్ పట్టణంలోని జీఆర్ మొబైల్స్‌తో పాటు మరో నాలుగు దుకాణాల్లో, షాబాద్ మండల కేంద్రంలో రెండు షాపుల్లో, మొయినాబాద్‌లో ఒక షాపులో, బెంగళూరులో కూడా మూడు దుకాణాల్లో ఇదేవిధంగా షెట్టర్లు పైకి లేపి నిందితులు దొంగతనాలకు పాల్పడేవారని తెలిపారు. త్వరలోనే మిగతా ఇద్దరు నిందితులను పట్టుకొని రిమాండ్‌కు తరలిస్తామని, అరెస్టు చేసిన నిందితుల నుండి పదివేల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. కేసు విచారణలో చురుకుగా వ్యవహరించిన పోలీసు సిబ్బందికి రివార్డులను ఉన్నతాధికారుల ద్వారా అందించనున్నట్లు పోలీసులు తెలిపారు.

## కలెక్టరేట్‌లో జాతీయ క్రీడా దినోత్సవం




మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగ ఉద్యోగులకు జరిగిన క్రీడా పోటీల దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 29, ప్రభాతవార్త**

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో జాతీయ క్రీడా దినోత్సవం కార్యక్రమం జరిగింది. గురువారం మేడ్చల్- మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టరేట్‌లో హాకీ లెజెండ్ మేజర్ ధ్యాన్ చంద్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ క్రీడా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగ కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఉద్యోగుల క్రీడా పోటీలను డిఆర్‌ఓ హరిప్రియ జెండా ఊపి ప్రారంభించారు. దీనిలో ఆమెతో పాటు జిల్లా లా ఆఫీసర్ చంద్రావతి, కలెక్టరేట్ ఎఓ రాంమోహన్‌లు పాల్గొన్నారు. జిల్లా యువజన, క్రీడల అధికారి ఆధ్వర్యంలో రన్ అండ్ వాక్, లెమన్ అండ్ స్పూన్, షాట్‌పుట్, త్రోబాల్, చెస్, టగ్ ఆఫ్ వార్, బ్యాడ్మింటన్, మ్యూజికల్ చైర్ వంటి ఆటల పోటీలను నిర్వహించారు. ఈ క్రీడా పోటీల్లో కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది, ఉద్యోగులు ఉత్సాహంగ పాల్గొన్నారు.

## నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి

### ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి




మాట్లాడుతున్న భువనగిరి ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి

**కీసర, ఆగస్టు 29, ప్రభాతవార్త:** భవిష్యత్ తరాల అభివృద్ధి మహిళలపైనే ఆధారపడి ఉందని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మేడ్చల్ జిల్లా కీసర మండలం రాంపల్లి దాయర గ్రామంలోని బాలవికాస్ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఇందిరా ఫెలోషిప్ బూట్ క్యాంపుకు ఆయన ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ కుటుంబం అభివృద్ధి చెందాలంటే జీవన విధానం ఒర నాణ్యమైనదిగా కొనసాగాలన్నా మహిళలే కీలకమన్నారు. మహిళలు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకొని ఆత్మస్థైర్యంలో ముందుకు వెళ్లినప్పుడే సాధికారత సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఇందిరా ఫెలోషిప్ నాయకురాలు డాక్టర్ సల్ల సౌజన్య, పీసీసీ ప్రధాన కార్యదర్శి గోదాసు పృథ్వి, యూత్ కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ వంగాల వెంకన్న, మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

# రాష్ట్రానికే ఆదర్శంగా తీజ్ వేడుకలు



తీజ్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, పిసిసి సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్

**కడ్తాల్, ఆగష్టు 29 ప్రభాతవార్త :** గిరిజన సోదరులు అత్యంత వైభవంగా నిర్వహించిన తీజ్ వేడుకలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. గిరిజన సంప్రదాయ సంస్కృతిక ఆనవాయితీగా వస్తున్న ఆషాడ మాసంలో తీజ్ పండగ ప్రపంచ దేశానికి ఆదర్శంగా తీసుకోవాలని పండగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కడ్తాల్ మండలం గాన్గుమర్లతండా గ్రామంలో తీజ్ బంజారా పండగ ఊరేగింపు ఉత్సవాల్లో ముఖ్య అతిథులుగా హాజరైన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్‌యాదవ్, ప్రజా ప్రతినిధులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గ్రామంలో కన్నుల పండువగా తీజ్ వేడుకలు పెద్ద ఎత్తున 9 రోజులు తీజ్ పండగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. పండగ వేడుకలు సంబరాలకు రాజకీయ నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు. నాయకులు, మహిళలు, చిన్నలు, పెద్దలు తారతమ్యం లేకుండా పెద్దలు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువకులు సైతం వినూత్న రీతిలో తండా యువత పెద్దలకు ఆకర్షణీయమైన దుస్తులు ధరించి మహిళలు తీజ్ పండగ వేడుకలు సం దర్భంగా చివరి రోజుకు ఆనందోత్సాహాలతో తండా వాతావరణం ఆటల,పాటల గిరిజన నృత్యాలు చేస్తూ ర్యాలీ నిర్వహించి పండగ వేడుకలు ఉత్సవంగా జరుపుకున్నారు. తీజ్ వేడుకలు చూడటానికి తండోపతండాలుగా కదిలి రోడ్డు నిండా మారుమ్రోగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ ప్రపంచ దేశానికి తీజ్ పండగ గిరిజనులకు ఎంతో ఆనందకరమైన పండగ అన్నారు. కార్యక్రమంలో కల్వకుర్తి మున్సిపల్ ఛైర్మన్ ఎడ్మ సత్యం, సింగిల్ విండో ఛైర్మన్ గంప వెంకటేష్‌గుప్తా, జడ్పీటిసిలు దశరథ్‌నాయక్, ఉప్పల వెంకటేష్, విజితారెడ్డి, ఇన్స్‌పెక్టర్ శివప్రసాద్, మాజీ వైస్ ఎంపిపి బావండ్లపల్లి ఆనంద్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహా, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు గూడూరు లక్ష్మీనరసింహారెడ్డి, తులసిరామ్‌నాయక్, శేఖర్‌గౌడ్, హన్మనాయక్, గూడూరు భాస్కర్, బిక్యానాయక్, బిచ్చనాయక్, రైతు సమన్వయ కన్వీనర్ జోగు వీరయ్య, యాదగిరిరెడ్డి, హీరాసింగ్, టిక్‌లాల్, లక్పతి నాయక్, శంకర్‌నా యక్, గ్రామ పెద్దలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సభ్యులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



సైదోనిగడ్డ తండాలో నిర్వహించిన తీజ్ పండుగలో పాల్గొన్న బిజెపి నేతలు

**మేడ్చల్‌లో...**

**మేడ్చల్, ఆగస్టు 29. ప్రభాతవార్త :** మేడ్చల్ మండలంలోని సైదోనిగడ్డ తండాలో గిరిజనులు సాంప్రదాయ బద్దంగా తీజ్ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొలకలతో గిరిజనులు ఊరేగింపు నిర్వహించి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు జగన్ గౌడ్, గిరిజన మోర్చా నాయకులు నాగేశ్వర్ రావు, రమేష్, రవీందర్ నాయక్, రాజు నాయక్, వెంకన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.



తీజ్ ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

# కురువ సంఘం అభివృద్ధిలో ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలి

### తాండూరు డివిజన్ అధ్యక్షుడు నాగారం జగదీష్



నూతన కమిటి సభ్యులతో సంఘ ప్రతినిధులు

**పెద్దేముల్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** కురువ సంఘం అభివృద్ధిలో ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలని ఆ సంఘం తాండూరు డివిజన్ అధ్యక్షులు నాగారం జగదీష్ పిలుపునిచ్చారు. గురువారం పెద్దేముల్ మండల కేంద్రంలో మండల కురువ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాగారం జగదీష్ మాట్లాడుతూ పార్టీ కోసం ఏ విధంగా కష్టపడుతారో అదే విధంగా సంఘం అభివృద్ధి కోసం కష్టపడాలని అన్నారు. రాజకీయాలకు అతీతంగా సంఘాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రతిఒక్కరు శక్తివంచన లేకుండా కృషిచేయాలని అన్నారు. గ్రామాలలో గ్రామ కమిటీలు వేసిసంఘాన్ని బలోపేతం చేసేందుకు సంసిద్ధం కావాలని అన్నారు. ప్రతిఒక్కరు ఐకమత్యంగా ఉంటేనే సంఘ అభివృద్ధి సాధ్యమని అన్నారు. కురువలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందెందుకు నడుం బిగించాలని పిలుపునిచ్చారు. కురువ సంఘం అభివృద్ధికి తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అందించిన సహకారం మరువలేనిదని అన్నారు. తాండూరు నడిబొడ్డున దొడ్డి కొమురయ్య విగ్రహన్ని ఏర్పాటు చేస్తామని, అందుకు మీ అందరి సహకారం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గొర్రెల సంఘం జిల్లా డైరెక్టర్ పల్లె వెంకటయ్య, కోహీర్ రవిశంకర్, పూజారి పాండు, జిన్‌గుర్తి నర్సిములు, చీమల నర్సిములు, గొట్లపల్లి మల్లప్ప స్వామి, శేఖర్, కేసి వెంకటయ్య, పెద్ద నర్సప్ప, రిటైర్డ్ ఏఈఓ హన్మయ్య తదితరులు పాల్గొన్నారు.

మండల కురువ సంఘం నూతన కమిటి : అధ్యక్షులుగా కోహీర్ గోపాలక్రిష్ణ, ఉపాధ్యక్షులుగా ఇందూరు బాలు, ప్రధానకార్యదర్శిగా కందనెల్లి రఘు, సహయ కార్యదర్శిగా గోపాల్‌పూర్ మడిగ గోపాల్, కోశాధికారిగా జనగాం మాద అనంతయ్యలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి తమ శక్తివంచన లేకుండా కృషిచేస్తామని అన్నారు.

# పాఠశాల స్థాయి నుంచే క్రీడల్లో రాణించాలి

### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్




సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రతీక్‌జైన్

**పరిగి, ఆగస్టు 29 ప్రభాతవార్త** సుప్రసిద్ధ భారతీయ హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ జన్మదినాన్ని పురస్కరించుకుని జాతీయ క్రీడ ఉత్సవాల్లో భాగంగా గురువారం పరిగి ఇండోర్ స్టేడియంలో వివిధ రంగాల్లో క్రీడా పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ ముందుగా పరిగి శాసనసభ్యుడు టి రామ్మోహన్‌రెడ్డి తో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఏదో ఒక ఆటను ఎంచుకుని అందులో ప్రతిభను కనబరుచుకోవాలన్నారు. క్రీడల వల్ల శారీరక ప్రయోజనాలతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తుందని కలెక్టర్ తెలిపారు. విద్యా సంస్థల్లో విద్యతోపాటు క్రీడల్లో కూడ పాల్గొని తమ ప్రతిభను చాటుకునే విధంగా ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ చూపాలని కలెక్టర్ సూచించారు. క్రీడలపట్ల విద్యార్థిని విద్యార్థులు ఆసక్తిని పెంచే విధంగా పాఠశాలలు కళాశాలలో తప్పనిసరిగా సమయం కేటాయించాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు యువత క్రీడలను సాధన చేసేందుకు గాను పరిగి స్టేడియంను సద్వినియోగం చేసుకునేందుకు అవకాశం కల్పించాలని కలెక్టర్ తెలిపారు. పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యాతోపాటు క్రీడల్లో అవ కాశాలు కల్పించేందుకు విద్యార్థులను యువతను ప్రోత్సహించడం జరుగుతుం దన్నారు. వివిధ రంగాల క్రీడల్లో గ్రామణస్థాయి నుంచి కూడా ఎంతో మంది క్రీడాకరులు వెలుగులోకి వస్తున్నారని ఆయన అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్థానిక శాసనసభ్యులు బ్యాడ్మింటన్‌తో క్రీడలు ప్రారంభించారు. క్రీడల్లో పాల్గొన దానికి వచ్చిన వివిధ పాఠశాలల క్రీడాకారులను పలకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ హనుమంతరావు తహసీల్దార్ ఆనంద్ కుమార్ మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కమిషనర్ వెంకటయ్య వివిధ పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# చేగూరులో ఉపముఖ్యమంత్రికి ఘన స్వాగతం

### పూల బొకేతో స్వాగతించిన మాజీ ఎంపిపి ప్రియాంక శివశంకర్‌గౌడ్



ఉపముఖ్యమంత్రికి పూలబొకే అందిస్తున్న మాజీ ఎంపిపి ప్రియాంక శివశంకర్‌గౌడ్

**నందిగామ ,ఆగస్టు 29 ప్రభాతవార్త**

నందిగామ మండలం చేగూరు కన్హశాంతి వనానికి వచ్చిన తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క్ షాద్‌న గర్ ఎమ్మెల్యే వీర్లపల్లిశంకర్‌లకు గురువారం తాజా మాజీ ఎంపిపి ఎం ప్రి యాంక శివశంకర్‌గౌడ్ ఘన స్వాగతం పలికారు. కన్హ శాంతివనానికి వచ్చిన ఉపముఖ్యమంత్రికి ఎమ్మెల్యేకు పూల బొకే ఇచ్చి సాదర పూర్వక ఆహ్వానం పలికారు. అంతకుముందు చేగూరు చుట్టుపక్కల గ్రామాల ప్రజలను దృష్టిలో పెట్టుకుని చేగూరులో 30 పడకల ఆసుపత్రిని నిర్మించాలని అలాగే కార్పొరేట్ స్థాయికి తీసిపోని రీతిలో చేగూరు ఉన్నత పాఠశాల నిర్మాంచాలని ఉపముఖ్యమంత్రికి వినతి పత్రం అందజేస్తూ ఉమ్మడి మండలాల మాజీ ఎంపిపి ఎం శివశంకర్‌గౌడ్ మొరపెట్టుకున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు సమాయత్తం కావాలి

### రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్లు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త :** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అన్ని విధాలుగా సమాయత్తం కావాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి సూచించారు. ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా క్షేత్రస్థాయిలో ఎన్నికల ప్రక్రియ ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. గురువా రం ఆయన జిల్లా కలెక్టర్లు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు ,జడ్పి సీఈఓలు, డిపిఓలు, ఎన్నికల రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సూచించారు. ఈ సందర్భంగా స్టేట్ ఎలక్షన్ కమిషనర్ పార్థసారథి మాట్లాడుతూ వచ్చే నాలుగైదు నెలల వ్యవధిలో స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి చేయడం జరుగుతుందని, మూడు దశలలో గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని అనంతరం ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలు చివరగా మన్సిపల్ ఎన్నికలు జరుగుతాయని వెల్లడించారు. ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై పకడ్బందీగా దృష్టిని కేంద్రీకరించాలని జిల్లా ఎన్నికల అధికారులైన కలెక్టర్లు ఏర్పాట్లను నిశితంగా పర్యవేక్షణ జరపాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ...జిల్లాలో 20 మండలం వారిగా ఓటర్లు ఎంతమంది ఉన్నారు. ఎస్సి, ఎస్టి, బిసి కుల గణన వారిగా లిస్టు ,మహిళలు ,పురుషులు జిల్లా మొత్తం ఎంత మంది ఓటర్లు ఉన్నారనే విషయం ఫిజికల్ వెరిఫికేషన్ చేసి జాబితా ఇవ్వాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, ట్రైనీ కలెక్టర్ ఉమా హారతి, ఆర్డివో వాసుచంద్ర, ఇంచార్జీ డిపిఓ సంధ్యా రాణి, డిఎల్‌పిఓ తాండూరు శంకర్ నాయక్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

### మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దు : డిఎస్పీ



సమావేశంలో మాట్లాడుతున్న డిఎస్పీ

**తాండూరు టౌన్ ఆగస్టు29, ప్రభాతవార్త** విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని డిఎస్పీ బాలకృష్ణా రెడ్డి పేర్కొన్నారు. గురువారం తాండూరు డిఎస్పీ కార్యాలయంలో ప్రైవేట్, ప్రభుత్వ విద్యాసంస్థల ప్రిన్సిపల్స్‌తో సమావేశం నిర్వహించారు. ఈ మేరకు ట్రాఫిక్ నియమ నిబంధనలు, మైనర్ డ్రైవింగ్, ఈవ్‌టిజింగ్, సైబర్ నేరాలు, మాదకద్రవాయలపైన విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం డిఎస్పీ మాట్లాడుతూ...తాండూరు పట్టణ చుట్టు పక్కల గ్రామాలలో మైనర్స్ డ్రైవింగ్ చేయడం ఎక్కువగా ఉందని మైనర్స్ వాహనాలు నడిపి పట్టుబడితే వారిపైన వాహన యాజమానులపైన కూడా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మైనర్ విద్యార్థులు ఎట్టి పరిస్థితుల్లో మోటార్ సైకిల్స్ పైన స్కూల్స్, కాలేజీలకు రాకుండా విద్యార్థులకు తల్లిదండ్రులు కౌన్సిలింగ్ నిర్వహించాలని తెలిపారు. పోలీస్ అధికారులు కూడా విద్యాసంస్థలలో వీటిపైన అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో తాండూరు పట్టణ ఇన్స్‌పెక్టర్ సంతోష్ కుమార్, వివిధ విద్యాసంస్థల ప్రిన్సిపల్ తదితరులు పాల్గొన్నారు.

## రెండవ రోజు కొనసాగిన పోచమ్మ బోనాలు

**మహేశ్వరం, (ఆగస్టు 29), ప్రభాతవార్త :** మహేశ్వరంలో రెండవ రోజు బోనాల ఉత్సవాలు అత్యంత వైభవంగా, కన్నులపండువగా నిర్వహించారు. రెండవ రోజు పోచమ్మ బోనాల ఊరేగింపు మహేశ్వరం మండల కేంద్రంలోని బొడ్రాయి ప్రధాన కేంద్రం నుంచి దాదాపు కిలోమీటర్ దూరంలో ఉన్న పోచమ్మ దేవాలయం వరకు ఊరేగింపు కొనసాగింది. ఈ ఊరేగింపులో పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు, ఒగ్గు కళాకారుల నృత్య ప్రదర్శనలు, కథలు, ఆటా పాటలతో ఆశేష భక్తజనం మధ్యలో బోనాల ఊరేగింపు రెండు గంటల పాటు కొనసాగింది. బుధవారం జరిగిన కోట మైసమ్మ బోనాల ఉత్సవాల్లో మాజీ మంత్రి, స్థానిక శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం రాత్రి పోచమ్మ ఆలయంలో మాజీ శాసనసభ్యుడు, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట దేప భాస్కర్‌రెడ్డి, ఏనుగు జంగారెడ్డి, బొక్క జంగారెడ్డి, కూన యాదయ్య, సాంబయ్య యాదవ్, ఐ.నర్సింహ్మా గౌడ్, వి.మల్లేష్ యాదవ్, కృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ రుణమాఫీ : ఏఓ

**జిల్లెడు చౌదరిగూడ, ఆగస్టు 29,(ప్రభాతవార్త):** అర్హులైన వారందరికి రుణమాఫీ వర్తిస్తుందని ఏఓ రాజేందర్‌రెడ్డి అన్నారు. గురువారం జిల్లెడు చౌదరి గూడ మండలంలోని ఎల్కగూడ గ్రామంలో రైతు రుణమాఫిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక గ్రామ సభలో ఇప్పటి వరకు రుణమాఫి అయిన రైతుల వివరాలు తెలియజేశారు. ఏవైన తప్పులు ఉండి రుణమాఫి జరగకపోతే వారి వివరాలు సేకరించి రుణమాఫీ జరిగేవిదంగ కృషి చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు, ప్రతాప్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# యువతకు, పోలీసులకు వాలీబాల్ పోటీలు

### మొదటి బహుమతి తుర్కపల్లి టీమ్, రెండవ బహుమతి లాల్‌గడిమలక్‌పేట్ టీమ్

**శామీర్‌పేట, ఆగస్టు 29, ప్రభాతవార్త**

తుర్కపల్లిలోని జీనోమ్‌వ్యాలీ పిఎస్ పోలీసుల ఆధ్వర్యంలో యువతకు, పోలీసులకు జరిగిన వాలీబాల్ పోటీల్లో విజేతలకు పేట్‌బషీరాబాద్ ఎసిపి రాములు బహుమతులను అందజేశారు. గురువారం శామీర్‌పేట మండలంలోని సెంట్‌మేరీస్ సెంట్రల్ స్కూల్ ప్రాంగణంలో జీనోమ్‌వ్యాలీ పోలీసులు (ఫ్రెండ్లీ పోలీస్) వాలీబాల్ పోటీలను నిర్వహించారు. గ్రామాల యూత్‌కు, పోలీసులకు వాలీబాల్ పోటీలు నిర్వహించటం జరిగిందన్నారు. ఈ పోటీల్లో ప్రథమ బహుమతిని తుర్కపల్లి యూత్ టీమ్, ద్వితీయ బహుమతిని లాల్‌గడిమలక్‌పేట్ యూత్ టీమ్, తృతీయ బహుమతిని జీనోమ్ వ్యాలీ పోలీస్ టీమ్‌లు దక్కించుకున్నారు. ఈ సందర్భంగ ఎసిపి రాములు మాట్లాడుతూ యువత క్రీడారంగంలో రాణించాలని, మంచి అలవాట్లతో మెలగాలని సూచించారు. యువతకు క్రీడారంగంలో రాణించటానికి తమ ప్రోత్సాహం ఉంటుందని, పోలీసులకు సహకరించాలని ఆయన సూచించారు. యువత చెడు అలవాట్లకు వెళ్లకుండ అభివృద్ధి, మంచి సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తుర్కపల్లి జీనోమ్‌వ్యాలీ పోలీస్ ఇన్స్‌పెక్టర్ పి.యాదయ్య, మండల నాయకులు జి.వేణుగోపాల్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, ఎం.శ్రీనివాస్‌రెడ్డి యువకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





ఇటీవల సూరమోని చెరువులో మృత్యువాత పడ్డ చేపలు (ఫైల్)

## చేపల మృతికి అదే కారణమా..?

### ఇతరుల తగాదాలతో విష ప్రయోగం చేశారా..?

### చేపల మృతికి కారణమైన వారిపై చట్టపరమైన చర్యలు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (ఆగస్టు 29) :** షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని చటాన్‌పల్లి సమీపంలో ఉన్న సూరమోని చెరువులో అనుమానాస్పద స్థితిలో చేపలు మృత్యువాత పడ్డ సంగతి విధితమే. కానీ చాక్లెట్ పరిశ్రమ నుండి వెలువడిన కాలుష్యంతోనే మృతి చెందాయని ఆరోపిస్తూ ముదిరాజ్ సంఘం నేతలు కంపెనీ ఎదుట ఆందోళన కూడా చేపట్టారు. నిజానిజాలు నిర్ధారించేందుకు కంపెనీ నుండి వెలువడుతున్న వ్యర్థాలను ల్యాబ్‌కు పంపించినట్లు సమాచారం. త్వరలోనే ఆ నివేదిక వస్తుందని, అయితే కంపెనీ నుండి వచ్చిన కాలుష్యంతోనే చేపలు మృతి చెందాయా..? లేక చేపల మృతికి ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా.? అని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇదే క్రమంలో చేపలు మృత్యువాత పడ్డ ఘటనకు రెండు రోజుల ముందు చేపల నిర్వాహకులకు, స్థానికంగా అక్కడ చేపలు పట్టే మరికొందరితో గొడవలు ఏర్పడ్డాయని కొంతమంది ప్రజలు అంటున్నారు. అదే క్రమంలో గుర్తు తెలియని దుండగులు విష ప్రయోగం చేశారని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. దీనిపై సమగ్ర నిజా నిజాలు నిర్ధారణ చేయాల్సిన అవసరం కూడా ఎంతైనా ఉందని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అసలు ఈ వివాదానికి కారణం చాక్లెట్ కంపెనీకి సంబంధించిన కాలుష్యమా లేక విష ప్రయోగమా తెలియాల్సి ఉంది. అదేవిధంగా గతంలో కూడా కంపెనీ నుండి వ్యర్థాలు రాగా ఇంతకు ముందు ఇలాంటి సంఘటనలు చోటుచేసుకోలేదని, ఇప్పుడే చేపలు ఎలా చచ్చిపోయాయని మరికొంతమంది అంటున్నారు. స్థానికంగా కొంతమంది యువకులు ఇక్కడ చేపలు పడుతూ ఘర్షణకు దిగినట్టు చెబుతున్నారు. ఏదిఏమూనప్పటికీ చేపల మృతికి కారకులైన వారిని గుర్తించి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, మత్స్యకారులకు న్యాయం చేసి వారి కుటుంబాలను ఆదుకోవాల్సిన అవసరం కూడా ఎంతైనా ఉంది.

## కడ్తాల్ గ్రామ బోనాల ఉత్సవ కమిటీకి అభినందనలు

### మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీనరసింహారెడ్డి, వైస్ ఎంపిపి ఆనంద్



బోనాల ఉత్సవ కమిటి సభ్యులను సన్మానిస్తున్న ఆనంద్, లక్ష్మీనరసింహారెడ్డి నాయకులు

**కడ్తాల్,ఆగష్టు 29 ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీ పరిధిలో శ్రీ పోచమ్మ అమ్మవారి దేవాలయం దగ్గర మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మి నరసింహారెడ్డి, వైస్ ఎంపిపి బావండ్లపల్లి ఆనంద్, దేవాలయ ఉత్సవ కమిటి సభ్యులు, గ్రామస్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో నాలుగు రోజులపాటు జరిగిన బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించిన ఉత్సవ కమిటి సభ్యులకు,వ వివిధ కుల సంఘాల పెద్దలకు శుభాకాంక్షలు, కృతజ్ఞతలు తెలిపారు. ఆధ్యాత్మిక చింతన ప్రతి ఒక్కరు కలిగి ఉండాలని అన్నారు. గ్రామంలో అంగరంగ వైభవంగా నాలుగు రోజుల పాటు జరిగిన బోనాల పండగ సందర్భంగా పారిశుద్ధ్య నిర్వహణలో ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ విధులు నిర్వహించిన గ్రామ పంచాయతీ సిబ్బందికి, వివిధ శాఖల అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. బోనాల పండగ మహోత్సవాలకు సహకరించిన దాతలకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. బోనాల పండుగ మహోత్సవాలకు సహకరించిన దాతలకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఉత్సవ కమిటి సభ్యులను, శాలువాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి ఆనంద్, ఉత్సవ కమిటి ఛైర్మన్ సత్యంయాదవ్, సభ్యులు చేగూరి రాములు, మాలె మల్లేష్‌గౌడ్, పాలాది ఆంజనేయులు, హనుమానాయక్, మూడ బాలయ్య, నరెందర్‌రెడ్డి, గుద్దేటి వెంకటేష్, లాయక్ అలీ, కేశని యాదయ్య, కందికంటి వెంకటయ్యగౌడ్, సిలివేరు కృష్ణయ్య, కానుగుల నర్సింహ్మా, మూడ అశోక్, బోసు వెంకటేష్, శ్రీశైలం వరికుప్పల రాజు, గురిగిళ్ళ చంద్రయ్య, గూడెపు జంగయ్య, గుద రాములు, సిలువేరు కృష్ణయ్య, పాండు, బోసురవి, అర్చకులు శ్రీమన్నారాయణ, అశోక్‌రెడ్డి, సిరిగిరి రవి, వెంకటేష్, శ్రీనివాస్, శివ, శేఖర్, గణేష్ నాయక్, రాజు పాల్గొన్నారు.

## ఘనంగా మాతృభాషా దినోత్సవం



మూడుచింతలపల్లిలోని స్కూల్‌లో జరిగిన మాతృభాషా దినోత్సవం సందర్భంగ పోటీలు జరిగిన దృశ్యం

**శామీర్‌పేట, ఆగస్టు 29, ప్రభాతవార్త** మూడుచింతపల్లి మండల కేంద్రంలోని స్కూల్‌లో మాతృభాషా దినోత్సవం సందర్భంగ విద్యార్థులు వివిధ పోటీలను నిర్వహించారు. గురువారం మూడుచింతలపల్లి మండల కేంద్రంలోని ఎస్ఎస్ఆర్ స్కూల్‌లో మాతృభాషా దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులకు వివిద పోటీలు నిర్వహించి మాతృభాషా దినోత్సవం సందర్భంగ అవగాహన సదస్సును నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వం,తెలుగు పద్యాలు, పాటల పోటీలను నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరక్టర్ శ్రీకాంత్, మణికాంత్, ప్రిన్సిపల్ రాధిక, తెలుగు ఉపాద్యాయులు ఉపేందర్, భవాని, ఉపాద్యాయు లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

**చౌడాపూర్ ఆగస్టు29,ప్రభాతవార్త :** చౌడాపూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో గురువారం 21 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....ప్రభుత్వం ఆడపడుచులకు అండగా ఉంటూ..మహిళల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు.



లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎంపి

**జహీరాబాద్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్ అన్నారు. గురువారం పట్టణంలోని ఎస్వీ కన్వెషన్ హాల్‌లో జహీరాబాద్ అసెంబ్లీలోని ఆయా మండలాల లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణి నిర్వహించారు. కార్యక్రమానికి ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్ ముఖ్యఅతిథిగా హాజరై లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సురేష్ కుమార్ శెట్కార్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం 7 లక్షల కోట్లు అప్పు చేసి వెళ్లిపోయినా సిఎం రేవంత్‌రెడ్డి సారధ్యంలో ప్రజా సంక్షేమాన్ని విస్మరించకుండా ఇబ్బందులు ఎదురైనా పథకాలను అందిస్తున్నారని గుర్తుచేశారు.జహీరబాద్ నియోజకవర్గంలో 610 మంది లబ్దిదారులకు 6 కోట్ల 17 లక్షలరూపాయల చెక్కులను అందచేయడం జరిగిందన్నారు. అర్హులైన అందరికి 200 యూనిట్ల కరెంటును ఉచితంగా అందిస్తున్నామన్నారు. రైతులకు 2లక్షల వరకు రుణమాఫీ చేసిందన్నారు. పలు సాంకేతిక కారణాలతో కొందరి రుణాలు మాఫీ కాలేదని, వివరాలు సేకరిస్తున్నామని, అర్హులైన అందరికి రుణాలను మాఫీ చేస్తామన్నారు. కాంగ్రెస్ హయాంలో మంజూరు అయిని నీమ్జ్ పారిశ్రామిక వాడలో కేంద్ర ప్రభుత్వం 3475 ఎకరాల్లో ఇండస్ట్రియల్ కారిడార్ స్మార్ట్ సిటీని ఏర్పాటు చేయనున్నట్ల కేంద్ర మంత్రి ప్రకటించారని అందుకు రాష్ట్రం తరపున కేంద్రానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీతో యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఈ ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడం తథ్యమన్నారు. త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నీమ్స్‌లో నూతనంగా హుందాయి పరిశ్రమకు శంకుస్థాపన చేయనున్నారన్నారు. జహీరాబాద్‌లో సెట్విన్ ఛైర్మన్ గిరిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో స్కిల్ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు, సెట్విన్ ఛైర్మన్ గిరిధర్‌రెడ్డి, మాజీ మంత్రి ఏ చంద్రశేఖర్, డిసిఎంఎస్ ఛైర్మన్ మల్కాపురం శివకుమార్ ఆర్‌డిఓ ఎస్ రాజు, తహసీల్దార్ రవీందర్, కాంగ్రెస్ నాయకులు కండెం నర్సింలు, హుమంతరావుపాటిల్, నరసింహారెడ్డి, రామలింగా రెడ్డి, బిరేదార్ శ్రీనివాస్‌రెడ్డి, ఎండి కాజా మియా, శుక్లవర్ధన్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు మచ్చేందర్, తట్టు నారాయణ, విజయ్‌కుమార్, వెంకటేశం, తంజీం, లబ్దిదారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్



మాట్లాడుతున్న మోహిద్ పటేల్

## చిరు వ్యాపారుల సమస్య పరిష్కారానికి కృషి

### ఎంఐఎం తాలూకా అధ్యక్షుడు మోహిద్ పటేల్

**నారాయణఖేడ్, ఆగస్టు 29 ప్రభాతవార్త:** పట్టణంలో చిరు వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలపై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేందుకు కృషి చేస్తానని ఎంఐఎం తాలుకా అధ్యక్షులు మోహిద్ పటేల్ హామీ ఇచ్చారు. గురువారం పట్టణంలోని ఎంఐఎం కార్యాలయంలో సమస్యలను మోహిద్ పటేల్ దృష్టికి వ్యాపారులు తీసుకెళ్లారు. నారాయణఖేడ్‌లో పండ్ల మార్కెట్ లేకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. ఈ సందర్భంగా మోహిద్‌పటేల్ మాట్లాడుతూ పండ్ల వ్యాపారుల సమస్యలను అధికారులతో చర్చించి పరిష్కరించేలా కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ పండ్ల వ్యాపారుల యూనియన్ సభ్యులు ఎంఐఎం నాయకులు పాల్గొన్నారు.

**నూతన కార్యవర్గం ఎన్నిక...**

నారాయణఖేడ్ పట్టణంలో నూతనంగా పండ్ల వ్యాపారుల కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో పండ్ల వ్యాపారుల నూతన కార్యవర్గాన్ని వ్యాపారులు ఎన్నుకున్నారు. గురువారం పట్టణంలో ఏర్పాటు చేసిన స్థానిక కార్యాలయంలో అధ్యక్ష, కార్యదర్శుల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 4 నుంచి మహిళలకు మగ్గం పనిలో ఉచిత శిక్షణ

**సంగారెడ్డి టౌన్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** సంగారెడ్డిలోని స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 4వ తారీఖు నుచి మహిళలకు మగ్గం పనిలో ఉచితంగా శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు డైరెక్టర్ వంగా రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. మెదక్, సంగారెడ్డి జిల్లాలకు చెందిన మహిళలు (18 నుంచి 45 ఏండ్ల లోపు వారు) ఉచిత శిక్షణ పొందేందుకు అర్హులన్నారు. ఉచితంగా శిక్షణ ఇవ్వడంతో పాటు ఉచిత వసతి, ఉచిత మగ్గం వర్క్ టూల్ కిట్‌లు ఇస్తామన్నారు. శిక్షణ పొంద గోరే మహిళలు రేషన్ కార్డు, ఆదార్ కార్డు, 10వ తరగతి మెమో జిరాక్సు పత్రాలు, 4 ఫోటోలు బ్యాంక్ ఖాతా వివరాలు అందచేయాలన్నారు. సెప్టెంబర్ 3వ తారీఖులోగా మహిళలు తమ ధరఖాస్తులను అందచేయాలని రాజేంద్ర ప్రసాద్ సూచించారు.

## ఆదాయపు పన్నుపై అవగాహన

**రామచంద్రాపురం, ఆగస్టు 29, ప్రభాతవార్త:** జ్ఞాన సాధికారతకు ప్రభుత్వ చొరవను పరిగణలోకి తీసుకుంటూ ఆదాయపు పన్ను టిడిఎస్ కమిషనర్ కార్యాలయంలో ఆదాయపు పన్ను చట్టం 1961 నిబంధనలపై ప్రాజెక్టు ఇంజనీరింగ్, సిస్టమ్స్ విభాగం భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ హైదరాబాద్‌లో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హైద్రాబాద్ యూనిట్‌లో 3వేల మందికి పైగా ఉద్యోగలు, 5వేల కంటే అధికంగా విక్రేతలు, సబ్ వెండర్లు ఉన్నారు. బిహెచ్ఈఎల్ 2022-23 ఆర్థిక సంవత్సరానికి 22.921 కోట్ల టర్నోవర్ కలిగిన మహారత్న ప్రభుత్వ రంగ సంస్థ. భారత దేశంలో సాంప్రదాయక వనరుల నుంచి ఉత్పత్తి చేయబడిన మొత్తం శక్తిలో 50 శాతం కంటే అధికంగా బీహెచ్ఈఎల్ ద్వార తయారు చేయబడ్డాయ. హైద్రాబాద్ యూనిట్‌లో ఫైనాన్స్, పర్చేజ్, కాంట్రాక్ట్స్ మేనేజ్‌మెంట్, సబ్ కాంట్రాక్టింగ్ డిపార్ట్‌మెంట్‌తో పాటు వెండర్లు, సబ్ కాంట్రాక్టర్లు అవగాహన కార్యక్రమానికి హాజరయ్యారు. ఆదాయపు పన్ను అధికారులు పన్నుల యొక్క ముఖ్యమైన నిబంధనల గురించి ప్రెజంటేషన్ ఇచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న వారి ప్రశ్నలకు అధికారులు నివృత్తి చేశారు. కార్యక్రమంలో ఆదాయపు పన్ను శాఖ కమీషనర్ కొక్కిలిగడడ్డ జగ్జీవన్‌రావు, వై శ్రీనివాస్‌రావు, కెబబి రాజు, హెడ్ మాలతి, పివి అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మాసాయిపేటలో విజయవంతమైన వృద్ధాప్య వైద్య శిబిరం

**వెల్దుర్తి, ఆగస్టు 29 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మాసాయిపేటలో గురువారం ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో వృద్ధాప్య వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్యశిబిరంలో డాక్టర్ పి.శ్రీదేవి, కె.శ్రీనివాస్, బి.అనిల్‌కుమార్, ఫార్మాసిస్ట్ మజర్ అలీ, ఇతర సిబ్బంది పాల్గొని రోగులను పరిశీలించారు. ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో వృద్ధాప్య వైద్య శిబిరానికి వచ్చిన వృద్ధులకు ఆరోగ్య పరిరక్షణ అందించడంపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. వృద్ధుల్లో వ్యాధిని గుర్తించడం, నివారించం, చికిత్సలు చేయడం ద్వారా ఆరోగ్యాన్ని అందించడం దీని లక్ష్యమని అన్నారు. రక్తపోటు, మధుమేఘం, మోకాళ్ల నొప్పులు తదితర సమస్యలకు ఈ శిబిరం ఎంతో ఉపయోగపడుతుందన్నారు.

## సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

### ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**కంగ్టి, ఆగస్టు 29 ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టరు పి.సంజీవరెడ్డి అన్నారు. గురువారం కంగ్టిలోని బస్వ ఫంక్షన్ హాల్లో 61 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్‌పాలనలో రూ.500లకే గ్యాస్ సిలిండరు, 200 యూనిట్ల వరకు ఉచితంగా కరెంటు,మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణ సౌకర్యం, రైతులకు రూ. 2లక్షల వరకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. రుణమాఫీలో బ్యాంక్ వద్ద బ్రోకర్ల ప్రమేయం ఏమి ఉండదని పైరవీలు చేయవద్దని ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని ఆయన అన్నారు. రుణమాఫీ విషయంలో బ్యాంకుల్లో దళారుల ప్రమేయం ఉన్నట్లు తెలిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విష్ణుసాగర్, డిప్యూటీ తహశీల్దార్ జుబేర్ అహ్మద్, ఎంపీవో సుభాష్, మాగీ షుగర్ ఫ్యాక్టరీ సీడీసీ ఛైర్మన్ షాదుల్‌సాబ్, పీఏసీఎస్ ఛైర్మన్ మారుతిరెడ్డి, సిద్దేశ్వ ఆలయ ఛైర్మన్ దారం వెంకన్న, మాజీ ఎంపీపీ నాగన్న, మాధవరావు, పాటిల్, మాజీ జడ్పీటీసీ రాథోడ్ సర్దార్, మాజీ పీఏసీఎస్ ఛైర్మన్ మనోజ్‌కుమార్, మాజీ సర్పంచ్ నాగనాథ్ మాస్టర్, కంగ్టి గ్రామ అధ్యక్షులు చందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, డేవిడ్, ఆయా గ్రామాలమాజీ సర్పంచ్‌లు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కులు అందచేసిన ఎంపి, ఎమ్మెల్యే

**న్యాల్‌కల్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 119 మంది లబ్దిదారులకు గురువారం ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్, ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, డిసిఎంఎస్ ఛైర్మన్ మల్కాపురం శివకుమార్‌లు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందచేశారు. జహీరాబాద్ పట్టణంలోని ఎస్వీ కన్వెన్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన లబ్దిదారులు చెక్కులు అందచేశారు. కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

సంగారెడ్డి మున్సిపాలిటి ఆగస్టు 29 ,ప్రభాతవార్త:

## కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

**హత్నూర, ఆగస్టు 29, ప్రభాతవార్త:** హత్నూర మండలంలోని వివిద గ్రామాలకు చెందిన కళ్యాణలక్ష్మి లబ్దిదారులులకు స్థానికశాసన సభ్యురాలు వి.సునితాలక్ష్మారెడ్డి గురువారం చెక్కులను పంపిణి చేశారు. హత్నూరలోని రైతువేదికలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, కళ్యాణలక్ష్మి, సిఎం ఆర్ఎఫ్ చెక్కలను లబ్దిదారులకు పంపిణి చేశారు.కార్యక్రమంలో హత్నూర మండల స్పెషల్ ఆఫీసర్ స్వప్న,తహసిల్దార్ పర్వీన్‌శేఖ్,ఎంపిడి శంకరయ్య, డిప్యూటి తహసిల్దార్ దావుద్ అహ్మద్ ,బిఆర్ఎస్ నాయకులు దేవేందర్‌రెడ్డి. వి.నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఇళ్ల కూల్చితే సహించేదిలేదు : సిపిఐ

**సంగారెడ్డి మున్సిపాలిటి, ఆగస్టు 29, ప్రభాతవార్త:** పేదల ఇళ్ల జోలికి వస్తే సహించేది లేదని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మహబూబ్‌ఖాన్ హెచ్చరించారు. సంగారెడ్డి మున్సిపాలిటిలోని 29వార్డు మార్క్స్‌నగర్‌లో అధికారులు,ఇండ్లకు మార్కింగ్ పెట్టిన ఇండ్లను ఆయన సిపిఐ నాయకులతో కలిసి గురువారం సందర్శించారు.30సంవత్సరాలుగ నివాసం ఉంటున్న వారిని బెదిరింపులకు గురుచేయడం సమంజసం కాదని హితవు పలికారు. ఇదేవిషయంపై అక్టోబరు2న,జిల్లా కలెక్టరేట్ కార్యలయం ముందు ధర్నా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఎఫ్‌టిఎల్‌లో నిర్మాణాలు చేసిన పెద్దల ఇండ్లను, అక్రమంగా వెసిన వెంచర్లను తొలిగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు వజీర్‌బేగ్, కాశీనాథ్, అనురాధ, గౌసొద్దిన్, శంకరయ్య, గౌస్‌బాబ, శంషోద్దిన్, విజయ్, కరుణాకర్ పాల్గొన్నారు.



మార్క్స్‌నగర్‌లోని ఇండ్లను పరిశీలిస్తున్న నాయకులు

# మండలంలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన

**సిర్గాపూర్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గురువారం మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. జాతీయ క్రీడల దినోత్సవం, లబ్దిదారులకు చెక్కుల పంపిణి,కొత్త బస్సు ప్రారంభం తదితర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. సిర్గాపూర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జాతీయ క్రీడా దినోత్సవంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థుల వందల సమర్పణ స్వీకరించారు. విద్యార్థులకు క్రీడలతో కలగే ప్రయోజనాలపై ఎమ్మెల్యే వివరించారు. హాకీ క్రీడా మాంత్రికులు ధ్యాన్‌చంద్ జయంతిని జాతీయ క్రీడా దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. క్రీడల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. నియోజకవర్గంలోని 50 ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు క్రీడా సామాగ్రిని ఇప్తిస్మామని, సిర్గాపూర్ ఉన్నత పాఠశాల, నల్లవాగు గురుకుల పాఠశాలలో వాలీబాల్ కిట్లు, క్యారం బోర్డులు, చెస్ బోర్డులు సొంత నిధులతో ఇస్తామని విద్యార్థుల హర్షద్వానాల మద్య ఎమ్మెల్యే ప్రకటించారు.




సిర్గాపూర్‌లో క్రీడా దినోత్సవంలో క్రీడాకారులకు బహుమతుల అందచేస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**అంతర్గాంకు బస్సు సౌకర్యం ప్రారంభం...**

మండల పరిధిలోని అంతర్గాం గ్రామానికి నూతనంగా కొత్త బస్సును సౌకర్యాన్ని ఎమ్మెల్యే సంజీవరెడ్డి ప్రారంభించారు. ఎన్నికల సందర్భంగా చేసిన హామిలో భాగంగా గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించామని ఎమ్మెల్యే గుర్తు చేశారు. గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించిన ఎమ్మెల్యేను గ్రామస్థులు శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి బస్సులో టికెట్ తీసుకుని కొంత దూరం ప్రయాణించారు.

**చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే...**

సిర్గాపూర్‌లో రైతువేదికలో గురువారం కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణి కార్యక్రమానికి ఎమ్మెల్యే సంజీవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై లబ్దిదారులకు చెక్కులను అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన అందిస్తోందని, ఎన్నికల సందర్భంగా చేసిన ప్రతి హామిని అమలు చేస్తోందని, కొందరు పనిగట్టుకుని తప్పుడు ప్రచారం చేయడం సరికాదని హితవు పలికారు. ఆయా కార్యక్రమాల్లో ఎంఈఓ, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,ఆయా శాఖల అధికారులు, ఆర్టీసి డిపో అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



కంగ్టి హైస్కూల్‌లో క్రీడలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పి.సంజీవరెడ్డి

## విద్యార్థులు క్రీడలపై దృష్టి సారించాలి:ఎమ్మెల్యే

**కంగ్టి, ఆగస్టు 29 ప్రభాతవార్త:** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా ముందుండాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పి.సంజీవరెడ్డి అన్నారు. గురువారం కంగ్టిలో మండల స్థాయి ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో వాలీబాల్, కోకో, కబడ్డీ క్రీడా పోటీలను ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఆటలో రాణించాలని క్రీడాల వల్ల మానసిక ఉల్లాసం జ్ఞాపకశక్తి పెరుగుతుందని అన్నారు. మారుమూల ప్రాంతం నుంచి జాతీయ స్థాయిలో పాల్గొని మన కంగ్టి మండలాన్ని గుర్తింపు తేవాలని విద్యార్థులకు సూచించారు.కాగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి కంగ్టి హైస్కూల్ విద్యార్థులతో వాలీబాల్ అడుతూ సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వి ష్ణుసాగర్, ఎంఈఓ శంకర్, హెచ్ఎం వెంకట్‌రెడ్డి, కిఫాయత్ అలీ, యశ్వంత్, గ్రామస్థులు, విద్యారిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చిరు ధాన్యాల పంటల సాగుతో రైతులకు లాభం

**టేక్మాల్, ఆగస్టు 29 ప్రభాతవార్త :** చిరు ధాన్యాల పంటల సాగుతో రైతులకు లాభం చేకూరుతుందని మిల్లెట్ మ్యాన్ ఆఫ్‌ది తెలంగాణ వీరెశెట్టి అన్నారు. గురువారం టేక్మాల్ మండల పరిధిలోని పల్వంచ, బోడ్మట్‌పల్లి గ్రామాల్లో సాగు చేస్తున్న చిరుధాన్యాలైన కొర్ర పంట రైతులయ సమక్ష్యంలో పరిశీలన చేసి పలు సూచనలతో అవగాహన కల్పించారు. గ్రామాల్లోని రైతులు అధిక లాభలు, దిగుబడులు పొందలంటే కొర్రలు, సజ్జలు, రాగులు సాగు చేసి దిగుబడి పొందలన్నారు. చిరుధాన్యాల సాగుకు అవసరమయ్యే విత్తనాలు రైతు సంఘ ద్వారా ఉచితంగా అందిస్తామన్నారు. ఇందులో యఫ్‌పిఓ సీఈఓ వెంకటేశం, డెరెక్టర్లు పెంటయ్య, బీరప్ప, సుభాష్, సత్యయ్య, దత్తు,కృష్ణలతో పాటు తదితరులున్నారు.

## వరి పంటను పరిశీలించిన శాస్త్రవేత్త

**చౌటకూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో రైతు శుభాష్ రెడ్డి వరి చిరుసంచుల పంటను సాగు చేసుకుంటున్న పొలాన్ని గురువారం ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త సరిత పరిశీలించారు. చిరు సంచులు జగిత్యాల-28639 వరంగల్-1537 రకం వరి చిరు సంచుల పంటలను సాగు చేసుకుంటున్నారు. ఈ సందర్భంగా ఏరువాక కేంద్ర శాస్త్రవేత్త సరిత మాట్లాడుతూ జగిత్యాల-28639 దొడ్డురకంగా ఉంటుందని, 120 రోజుల కాల పరిమితిలో 32 నుంచి 34 క్వింటాళ్ల పంట దిగుబడి వస్తుందన్నారు. వరంగల్-1537 రకం దొడ్డురకం కలిగి ఉంటుందని, 125 రోజుల కాల పరిమితిలో 28 నుంచి 32 క్వింటాళ్ల దిగుబడి వస్తుందన్నారు. వరంగల్ రకం అగ్గితెగులు, ఆకుపండు తెగులు తట్టుకునే రకంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## తెగులు నివారిద్దాం..అధిక దిగుబడి పొందుదాం

### -శాస్త్రవేత్తలు రాహుల్ విశ్వకర్మ, సరిత

**చౌటకూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త:** పంటలదిగుబడికి తెగుల నివారణ ప్రధానమని, తెగుళ్లను నివారిస్తే అధిక దిగుబడి పొందడం తధ్యమని ఏరువాక కేంద్రం సమన్వయకర్త కె రాహుల్ విశ్వకర్మ, శస్త్రవేత్త కె సరితలు అన్నారు. గురువారం మండల పరిధిలోని సరాఫ్‌పల్లిలో రైతు కరణం హనుంతరావు సాగు చేసుకుంటున్న పంటల క్షేత్ర సందర్శన చేశారు. ఈసంర్భంగా రాహుల్‌విశ్వకర్మ, సరితలు మాట్లాడుతూ ఉద్యానవన విభాగం ద్వార ఆయిల్ ఫాం తోటలు రైతులకు విస్తరింప చేయడం జరిగిందని, తొలి మొదటి ఏడాది మొక్కల్ని కాపాడుకోవడం చాలా అవసరమని, ప్రధానంగా క్కొమ్ముపుఉగు వ్యాప్తి చెంది పంటని నష్టపరుస్తోందని పేర్కొన్నారు. తెల్లని అండాకారము గల గ్రుడ్లు 2 నుంచి 6 అంగుళాలు లోతులో తేమగల ప్రాంతాలలో పడిపోయిన చెట్ల మొదళ్లలో పెట్టి సంతానాన్ని ఉత్పత్తి చేసుకుని పెద్ద పురుగులు మొక్క మొవ్వ ప్రాంతంలో వ్యాపించి చెట్లను నాశనం చేస్తాయని పేర్కొన్నారు. పురుగు నివారణకు కొమ్ము పురుగును ఆకర్షించే రైనోల్యూర్ అను ఫెరమోన్ ఎరలు బక్కెట్లో పెట్టి అయిదు ఎకరముల తోటకు ఒకటి చొప్పున పెట్టి ఆకర్షితమైన తల్లి పురుగులను నాశం చేయాలని, వేప పిండి చెట్ల మొదళ్లలో చెట్టుకు100 గ్రామాలతో పాటు 150 గ్రామాల ఇసుకలో కలిపి చల్లాలన్నారు.తోట పరిసర ప్రాంతాలు పడిపోయిన చెటఉ్ల తొలగించి శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో రైతులు, వైపి-1 శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కును అందచేసిన నగేష్ శెట్కార్

**మనూర్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** మండలంలోని రాణాపూర్ గ్రామానికి చెందిన భాగయ్య అనారోగ్యానికి గురవడంతో కార్పోరేట్ చికిత్స అందుకునేందుకు ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నగేష్ శెట్కార్ రూ. 18వేల సిఎంఆర్ఎఫ్ చెక్కును గురువారం అందచేశారు. ఈ సందర్భంగా నగేష్‌శెట్కార్ మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోగ్యశ్రీని 5 లక్షల నుంచి 10లక్షలకు పెంచిందని గుర్తు చేశారు. సిఎంఆర్ఎఫ్ చెక్కును అందుకున్న భాగయ్య నగేష్‌శెట్కార్‌కు, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు సాయిలు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుభాష్ పాటిల్, నాయకులు విఠల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు మనూర్‌లో బిజెపి సభ్యత్వ నమోదు

### -పార్టీ మండల అధ్యక్షుడు కరణం ఈశ్వరప్ప

మనూర్, ఆగస్టు 29, ప్రభాతవార్త: ఈ నెల 30వ తారీఖున భారతీయ జనతా పార్టీ అధినాయత్వం సూచనల మేరకు మండల కేంద్రమైన మనూర్‌లోని పెట్రోల్ బంక్ పక్కన డోవూర్ చౌరస్తాలో ఉదయం 11 గంటలకు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు మండల బిజెపి అధ్యక్షులు కరణం ఈశ్వరప్ప తెలిపారు. సభ్యత్వ నమోదు కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాయిరాం హాజరవుతున్నట్లు తెలిపారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతంగాని మండలంలోని ఆయ గ్రామాల్లోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, మండల ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్షులు, బూత్ కమిటి అధ్యక్షులు, ఆయా మోర్చాల అధ్యక్షులు హాజరుకావాలని కరణం ఈశ్వరప్ప సూచించారు.

## నల్లవాగు గురుకుల కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

**సిర్గాపూర్, ఆగస్టు 29, ప్రభాతవార్త:** మండల పరిధిలోని నల్లవాగు గురుకుల కళాశాలలో ఎంపిసి, బైపిసి గ్రూపులలో స్పాట్ అడ్మిషన్‌లను ఈ నెల 30వ తారీఖున ఉదయం 10 గంటలకు నిర్వహిస్తామని కళాశాల ప్రిన్సిపల్ తిరుపతయ్య తెలిపారు. అడ్మిషన్లు పొందగోరే విద్యార్థులు ఒర్జినల్ సర్టిఫికెట్స్‌లతో కళాశాలకు చేరుకుని స్పాట్ అడ్మిషన్ పొందాలని ప్రిన్సిపాల్ తెలిపారు. విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ తిరుమపతయ్య విద్యార్థులకు సూచించారు.

## రుణమాఫీ కాని రైతు కుటుంబాల సర్వే షురూ

**ఝరాసంగం, ఆగస్టు 29, ప్రభాతవార్త:** మండల పరిధిలోని జీర్లపల్లి గ్రామంలో అర్హత ఉండి 2 లక్షల లోపు రుణమాఫీ కాని రైతుల వివరాలను మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో ఏఈఓలు సేకరిస్తున్నారు. రైతుల నుంచి పూర్తి కుటుంబ సభ్యుల వివరాలను సేకరించి రుణమాఫీ యాప్‌లో నమోదు చేస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి వెంకటేష్ తెలిపారు. మండలంలో 531 మంది రైతుల కుటుంబాల వివరాలను నిర్ధారణ చేయాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో ఏఈఓ భారతి, రైతులు పాల్గొన్నారు.



రుణమాఫీ కాని రైతుల నుంచి వివరాలు సేకరిస్తున్న వ్యవసాయ అధికారులు